తుది ఓటరు జాబితా ప్రదర్శన

చేవెళ్ల రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో వెంకయ్య గౌడ్

మంచాల గ్రామ పంచాయతీ ఓటరు లిస్టు తుది జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో బాలశంకర్



షాద్‌నగర్ రూరల్ : మండల ఓటర్లు జాబితాను విడుదల చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీవో జయంత్‌రెడ్డి, కార్యాలయ అధికారులు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 28 : శంకర్‌పల్లి మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను ఎంపీడీవో వెంకయ్య గౌడ్ శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని బోర్డులో ప్రదర్శించారు. ఎంపీడీవో వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ.. శంకర్‌పల్లి మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు సంబంధించి ముసాయిదా జాబితా విడుదల చేసి, గడువు ముగిసే నాటికి అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించి తుది ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుందన్నారు. కార్యక్రమంలో ఎంపీవో, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ ఓటరు జాబితా విడుదల

మంచాల, సెప్టెంబర్ 28 : మంచాల మండలం 23గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు తుది జాబితా షెడ్యూల్‌ను ఎన్నికల కమిషనర్ ఆదేశానుసారం శనివారం మంచాల ఎంపీడీవో బాలశంకర్ విడుదల చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో 23గ్రామ పంచాయతీల్లో వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితాను విడుదల చేసినట్లు చెప్పారు. 216వార్డులకు గానూ 39,994 ఓట్లు ఉన్నట్లు చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉన్న నోటీస్ బోర్డులో ఓటరు లిస్టును అక్కడ ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఉమారాణి, ఏఈ మల్లారెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల ఓటర్లు 49,883

షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 28 : ఫరూఖ్‌నగర్ మండలంలోని ఓటరు తుది జాబితాను రూపొందించామని ఇన్‌చార్జి మండలాభివృద్ధి అధికారి జయంత్ రెడ్డి తెలిపారు. గ్రామాల వారీగా లిస్టును కార్యాలయ ఆవరణలో అందుబాటులో ఉంచామన్నారు. 47 గ్రామ పంచాయతీల్లో 410 వార్డుల్లో 49,889 మంది ఓటర్లు ఉన్నారని, 24,883 మంది పురుషులు, 24, 997 మంది స్త్రీలు, 2 ఇతరులు ఉన్నారన్నారు.

రేపు తాలూకా స్థాయి క్రీడా పోటీలు

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 28 : స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో సోమవారం షాద్‌నగర్ మినీస్టేడియంలో తాలూకాస్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు జోనల్ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, నందిగామ, కొత్తూరు, కేశంపేట, కొందుర్గు, చౌదరిగూడ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అండర్-14, 17 బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలుంటాయని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరవుతారని తెలిపారు. ఉదయం 9గంటలకు నిర్వహించే క్రీడా పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

ప్రతిగుడిలోనూ జమ్మిచెట్టు నాటాలి

ప్రతిగుడి ఆవరణలో జమ్మిచెట్టు నాటాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గ్రీన్ చాలెంజ్ ఇండియా ఫౌండర్, మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ చేపట్టిన గుడిగుడికో జమ్మిచెట్టు కార్యక్రమంలో భాగంగా గ్రీన్ చాలెంజ్ సభ్యులతో కలిసి కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో జమ్మిచెట్టు నాటారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబాల్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు వెంకన్నయాదవ్, ఆంజనేయులు, సురేశ్ యాదవ్, జమాల్‌ఖాన్, ప్రేమ్, శ్రీహరి యాదవ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

- షాద్‌నగర్

లోక్ అదాలత్‌లో సమస్యలు పరిష్కారం

చేవెళ్ల టౌన్, సెప్టెంబర్ 28 : మండల్ లీగల్ సర్వీస్ కమిషన్ సైబరాబాద్, చేవెళ్ల కోర్టు కాంప్లెక్స్ రంగారెడ్డి జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ ముగిసింది. చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జి పీబీ.కిరణ్ కుమార్, లోక్ అదాలత్ స్పెషల్ ఆఫీసర్ జె.సాంబశివరావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య మాట్లాడుతూ..బ్యాంకుల్లో తీసుకున్న రుణాన్ని రైతులు తీర్చకపోవడానికి కుటుంబ ఆర్థిక స్థితి ప్రధాన కారణమన్నారు. బ్యాంకు నిబంధనలపై రైతులకు అవగాహన లేకపోవడంతో సకాలంలో చెల్లించకపోవడం మరో కారణమన్నారు. రైతు ఆర్థిక స్థోమతకు మించి బ్యాంకు రుణం పెరిగినట్లయితే సంబంధిత బ్యాంకు అధికారిని కలిసి జాతీయ లోక్ అదాలత్ లో దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు. రామన్నగూడ గ్రామానికి చెందిన రైతు ఉప్పరి రంగారెడ్డికి బ్యాంకులో రుణం రూ.11 లక్షలు ఉండగా రైతు కొడుకులు రుణం కట్టలేని పరిస్థితిలో ఉన్నామని లోక్ అదాలత్‌లో దరఖాస్తు చేసుకోగా రూ. 11లక్షల రుణం రూ.3.39 లక్షలకు కుదించామన్నారు. రుణం చెల్లించలేని రైతులు లోక్ అదాలత్‌ను సంప్రదించడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ లేదన్నారు.

రాజీ చేసుకోవాలి..

ఆమనగల్లు, సెప్టెంబర్ 28 : రాజీతోనే కేసులు పరిష్కారం అవుతాయని ఆమనగల్లు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ స్వరూప అన్నారు. శనివారం ఆమనగల్లు పట్టణంలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. కక్షిదారులు తమ కేసులను రాజీ చేసుకోవడానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల్, తలకొండపల్లి మండలాలకు సంబంధించిన 153 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యాయి కార్యక్రమంలో ఆమనగల్లు ఏఎస్ఐ కార్తీక్, సీఐలు, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య

జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొన్న ఆమనగల్లు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ స్వరూప

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్, సెప్టెంబర్ 28 : పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. తలకొండపల్లి చౌరస్తా వద్ద హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కాల్వ దెబ్బతిని పెద్ద గోతులు ఏర్పడ్డాయి. విషయాన్ని ఎన్‌హెచ్ ఏఐ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ భరద్వాజ్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. దాంతో కూడలి వద్ద పనులు కొనసాగుతున్నాయన్నారు. రహదారిపై మొక్కల సంరక్షణ, పారిశుధ్య నిర్వహణను చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అశోక్, రావిచేడ్ బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్, గోరేటి జంగయ్య పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకారం.. అభినందనీయం



రోడ్డుకు ప్యాచ్‌వర్క్ చేయిస్తున్న పెద్దొళ్ల దయాకర్, ప్రభాకర్

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 28 : గ్రామాభివృద్ధికి యువ నాయకుడు పెద్దొళ్ల దయాకర్ సహకారం అందించడం అభినందనీయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దొళ్ల ప్రభాకర్ అన్నారు. రామన్నగూడ గ్రామం నుంచి చేవెళ్ల వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలమయంగా తయారవ్వడంతో గ్రామస్తులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో గ్రామ యువ నాయకుడు దయాకర్ పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులు వెచ్చించి శనివారం రోడ్డుకు ప్యాచ్ వర్క్ వేయించారు. రోడ్డు మరమ్మతుల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ సమస్యల పరిష్కారం, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవే పరమావధిగా, గ్రామ అభివృద్ధే ప్రథమ కర్తవ్యంగా ముందుకు సాగుతున్న పెద్దొళ్ల దయాకర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పర్మన్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, గ్రామ యువకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలసభ

ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలసభను నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లోదాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి బాలసభలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థినులు ఆటపాటలు, పొడుపు కథలు, కథల ప్రదర్శనతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ పద్మజ్యోతి, పీఈటీ సరిత, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, పార్వతి, వసంత, వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

- ఆమనగల్లు

ఉన్నతమైన లక్ష్యాలు పెట్టుకోవాలి

ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని.. సాధనకు కృషి చేయాలని హైదరాబాద్ లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొ. విష్ణువర్ధన్ అన్నారు. కుంట్లూరు సమీపంలోని పల్లవి ఇంజినీరింగ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యను పూర్తిచేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విష్ణువర్ధన్, గౌరవ అతిథిగా ఎకో భారత్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సారికారెడ్డి విచ్చేశారు. కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ మల్కా కొమురయ్య, ప్రతినిధులు నవీన్‌కుమార్, రామ శేషగిరిరావు, ఎంబీ రాజు, రాజేందర్‌రెడ్డి, ఏవో అంబాల శ్రీధర్, ప్రియంవద, నవ్య పాల్గొన్నారు.

- పెద్దఅంబర్‌పేట

మోత్యానాయక్‌కు నివాళి

మాజీ ఎంపీపీ కమ్లీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మోత్యానాయక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్ : కడ్తాల్ మాజీ ఎంపీపీ కమ్లీ భర్త, గిరిజన సేవా రాష్ట్ర నాయకుడు దేపావత్ మోత్యానాయక్ (48) అనారోగ్యంతో శనివారం మైసిగండిలోని ఆయన నివాసంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మైసిగండికి వెళ్లి మోత్యానాయక్ మృతదేహానికి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ కుటుంబ సభ్యులను వారు వేర్వేరుగా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి, పీసీబీ మెంబర్ బాలాజీ సింగ్, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు దశరథ్‌నాయక్, వెంకటేశ్, అనురాధ, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ తులసీరాంనాయక్, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరాంనాయక్, రాములుగౌడ్, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు వీరయ్య, లాయక్‌అలీ, హర్యానాయక్, గంప శ్రీను, సాయిలు, రాజేందర్‌యాదవ్, బీచ్చానాయక్, బీక్యానాయక్, భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, పంతూనాయక్, జహంగీర్ అలీ, సాయిలు, చంద్రమౌళి, నర్సింహా గౌడ్, భూనాథ్ నాయక్, నరేశ్ నాయక్, రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకుంటాం

కడ్తాల్, సెప్టెంబర్ 28 : కష్టాల్లో ఉన్న ప్రతిఒక్కరినీ ఆదుకుంటానని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. గాన్గుమార్ల తండాకు చెందిన మూడావత్ సంగడ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మరణించాడు. విషయం తెలుసుకున్న దశరథ్‌నాయక్ శనివారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి సంగడ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.5 వేలు సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు నర్సింహ, రామచంద్రయ్య, శ్రీను, పాండు, గణేశ్ పాల్గొన్నారు.

సొంతంగా.. పెన్షన్ అందజేత

శంకర్‌పల్లి మండలం పరిధిలోని పర్వేదలో 25 మంది వితంతువులకు రెండేండ్లుగా పింఛన్లు రావడం లేదు. దీంతో గ్రామ మాజీ సర్పంచ్ అనితా సురేందర్‌గౌడ్ వారికి శనివారం రూ.2 వేల చొప్పున పింఛన్ల రూపంలో నగదును అందజేశారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి పింఛన్లు మంజూరు అయ్యే వరకు 25 మంది లబ్ధిదారులకు ప్రతినెలా 1న రూ.2 వేల చొప్పున నగదు అందిస్తానన్నారు.

- చేవెళ్ల రూరల్

భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

యువత భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. - చేవెళ్ల టౌన్

యాచారం : మాల్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పెద్దఅంబర్‌పేట :నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు



మంచాల : భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

షాద్‌నగర్ టౌన్ : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈవో మనోహర్, నాయకులు

షాద్‌నగర్ టౌన్ : భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మొక్కలు నాటి సంరక్షించాలి

ఆమనగల్లు : పట్టణంలో మొక్క నాటి నీరు పోస్తున్న మున్సిపల్ కమిషనర్ వసంత

చేవెళ్లరూరల్ : వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆమనగల్లు, సెప్టెంబర్ 28 : మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ కమిషనర్ వసంత అన్నారు. శనివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా, ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, సిబ్బందితో కలిసి ఆమె మొక్కలు నాటారు.

వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 28 : స్వచ్ఛతా హీ సేవా - 2024 కార్యక్రమంలో భాగంగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు స్వచ్ఛతపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఆనంద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత కే మొదటి ప్రాధాన్యత

తుర్కయంజాల్ : స్వచ్ఛతకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ సాధారణ సమావేశం మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్‌లో చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. వైద్యశాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ హరిత, కౌన్సిలర్లు, కమిషనర్ అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరీక్ష చేయించుకుంటున్న చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ

శంకర్‌పల్లిలో జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలు

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 28 : శంకర్‌పల్లి జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో శనివారం జోనల్‌స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో షాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి మండలాల 500 విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 17 బాలుర పోటీల్లో మొదటి బహుమతి శంకర్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌కు రాగా, రెండో బహుమతి షాబాద్ మోడల్ స్కూల్‌కు లభించింది. అండర్ 17 బాలికల కబడ్డీ పోటీల్లో శంకర్‌పల్లి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలకు, రెండో బహుమతి శంకర్‌పల్లి మండలం పర్వేద జడ్పీహెచ్ఎస్‌కు లభించింది. అండర్ 14 బాలికల పోటీల్లో సత్యసాయి స్కూల్‌కు మొదటి బహుమతి రాగా, రెండో బహుమతి జడ్పీహెచ్ఎస్‌కు లభించింది. క్రీడాకారులకు చేవెళ్ల రాజు భోజన సదుపాయం కల్పించారు. గెలుపొందిన విజేతలకు షీల్డ్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి బాలుర జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అర్జున్ కుమార్, క్రీడల నిర్వాహకులు ప్రభాకర్, అరుంధతి, బసవరాజు, భిక్షపతి, కవ్వగూడెం శ్రీను, శంకర్, పల్లవి పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 28 : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తున్నది. శనివారం కోరింతకుంట తండా జీపీలో.. ఉప్పల ట్రస్ట్, కామినేని దవాఖాన, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శిబిరంలో 155 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేసిన్నట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంజి, మాజీ ఉప సర్పంచ్ రవినాయక్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు బాలూనాయక్, నాయకులు అశోక్‌గౌడ్, బుచ్చిబాబు, శంకర్, శక్రు, రవీందర్, మల్లేశ్, హరిలాల్, ప్రకాశ్, నరేశ్, భీమ, నర్సింహ, బాల్యా, రమేశ్, శ్రీకాంత్, బీర్‌సింగ్, భీక్యా, రాజేశ్, శ్రీను, సురేందర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శిబిరంలో మందులు అందజేస్తున్న వైద్యులు, ట్రస్ట్ సభ్యులు

మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

మహిళలు ఆర్థికంగా ఎదుగాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కేశంపేట మండలం సంగెంలో మహిళా సంఘాల సభ్యులకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నాటుకోళ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని, ఉచిత బస్సు, రాయితీ సిలిండర్లు, వడ్డీ లేని రుణాలు వంటి పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధికారులు, పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

- షాద్‌నగర్

అభివృద్ధికి కృషి చేయాలి



యాచారం, సెప్టెంబర్ 28 : అభివృద్ధికి మండల అధికారులు కృషి చేయాలని పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ అన్నారు. నేషనల్ పంచాయతీ అవార్డుల్లో భాగంగా గున్‌గల్ 9వ తీమ్ ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీగా జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయ్యింది. శనివారం పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి తహసీల్దార్ అయ్యప్ప ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. సభకు పంచాయతీ రాజ్ డిప్యూటీ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. నేషనల్ అవార్డుల్లో భాగంగా గున్‌గల్ ఎంపికకావడం సంతోషంగా ఉందని, అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. పంచాయతీ సిబ్బంది, అధికారులను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అవార్డులు

ట్రాస్మా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ట్రాస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ చేతులమీదుగా అందుకున్నట్లు శ్రీచైతన్య స్కూల్ హెచ్ఎం ఆనంద్ కుమార్ తెలిపారు. తనతో పాటు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు స్వప్న అవార్డు పొందారని ఈ సందర్భంగా తెలిపారు.

- షాద్‌నగర్ రూరల్